క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కంచిలి : మండలంలోని పోలేరు ఫీడర్ పరిధిలోని కేసరపడ, డి.జి.పురం, పోలేరు, ముండల, కె.బి.నౌగాం సచివాలయాల పరిధిలో గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పలాస ఈఈ పి.యోగేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించాలని కోరారు.

మామిడిపల్లిలో వైద్య శిబిరం



వైద్య సేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది

పలాస: మండలంలోని మామిడిపల్లిలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సునీల్ కుమార్, డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 32 మందికి రక్త పరీక్షలు చేయగా అందులో ఐదుగురికి సాధారణ జ్వరాలు ఉన్నట్లు గుర్తించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం తెప్పల ఆదిలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ కామేశ్వరరావు, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి సాయం



సాయం అందిస్తున్న సభ్యులు

కంచిలి: మండలంలోని కర్తలి గ్రామానికి చెందిన రెండేళ్ల చిన్నారి పైల రిషికేశ్ బ్లడ్ క్యాన్సర్ క్యాన్సర్‌తో బాధపడుతుండటంతో ఉద్దానానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సేవా సంస్థ, మరికొందరు స్నేహితులతో కలిసి రూ.93వేలు నగదును గురువారం కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు నీలాపు దాసు, నీలాపు డాన్, మాసుపత్రి హేమసుందర్, సావాడ గణేష్ రెడ్డి, పనసాన విస్సు, నీలాపు రమేష్, స్థానిక మాజీ సర్పంచ్ పైల సూర్యనారాయణ, వాసాల రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

పశువైద్యశాలకు బెంచీల వితరణ



బెంచీల వద్ద దాతలు

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ పశు వైద్యశాలకు రూ.12 వేల విలువైన బెంచీలను లయన్స్‌క్లబ్ సభ్యులు, పలాస రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డోకి రామారావు దంపతులు వితరణగా ఇచ్చారు. కార్యక్రమంలో పలాస పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ పోతనపల్లి చంద్రశేఖరం, డాక్టర్ కళ్యాణ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎండుదొర, కార్యదర్శి అప్పారావు పాల్గొన్నారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు



వెంకటరావు
తహసీల్దార్

ఇచ్ఛాపురం రూరల్: వర్షాలు కురుస్తుండటంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఇచ్ఛాపురం తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ ఎన్.వెంకటరావు గురువారం తెలిపారు. అత్యవసర సమయాల్లో 9114115367 నంబరుకు ఫోన్ చేయాలని, వీఆర్వోలు, వీఆర్ఏలు స్థానికంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు



పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ చిట్టిబాబు

కంచిలి: క్రీడా పోటీల నిర్వహణతో వివిధ ప్రాంతాలకు చెందిన ఆటగాళ్ల మధ్య స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని మండల విద్యాశాఖాధికారి-2 కుంబిసి చిట్టిబాబు అన్నారు. మండలంలోని జలంత్రకోట ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు భాస్కర మిశ్రా అధ్యక్షతన జరిగిన కబడ్డీ పోటీలను గురువారం ప్రారంభించారు. అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో చొట్రాయిపురం హెచ్ఎం మద్దు తిరుపతిరావు, ఉపాధ్యాయులు దాసరి కృష్ణకుమార్, బి.మహేష్, ఎస్.శోభావతి, కృష్ణ బెహరా, అమిత్ గౌడ, త్రినాథ్ సాహు, పీఈటీ సంతోష్ గౌడ తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సమావేశం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపల్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తామని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు హాజరుకావాలని కోరారు.



కఠిన చట్టాలు ఉండాలి

ప్రాణాలు పోసే వైద్యులపై దాడులు, అకృత్యాలు చేసేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు ఉండాలి. మహిళా సిబ్బంది పనిచేసే చోట ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకోవాలి. నిర్భయంగా పనిచేసే వాతావరణం కల్పించాలి. తప్పు చేస్తే తప్పించుకోలేమన్న భయం కలిగించాలి.

– పినకాన అంజలి,
నౌగాం పీహెచ్‌సీ వైద్యురాలు, నందిగాం మండలం





రక్షణ కల్పించాలి

మండలాల పరిధిలో పీహెచ్‌సీలు ఊరికి దూరంగా ఉంటాయి. రాత్రి వేళల్లో రోగులు కూడా తక్కువగా వస్తుంటారు. కాబట్టి రాత్రి పూట విధులు నిర్వహించే మహిళా సిబ్బందికి అదనపు భద్రత కల్పించాలి. పోలీసుల గస్తీ ఏర్పాటు వంటి చర్యలు చేపట్టాలి.

– పి.విజయలక్ష్మి, స్టాఫ్‌నర్స్,
నౌగాం పీహెచ్‌సీ, నందిగాం మండలం

రోడ్డు నిర్మాణానికి మోక్షమెప్పుడో?



సీసీ రోడ్డు వేయాల్సిన ప్రాంతమిదే

- సూదికొండ ప్రజలకు తప్పని అవస్థలు
- పట్టించుకోని అధికారులు

కాశీబుగ్గ:

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలోని 19వ వార్డు సూదికొండలో సరైన రహదారి లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మొదటి నుంచీ కంకర రోడ్డుగా ఉన్న ఈ ప్రాంతంలో సుమారు 300 కుటుంబాలు నివాసముంటున్నాయి. ఇటీవల తాగునీటి పవర్ బోరు పాడైపోవడంతో రోడ్డును సైతం తవ్వి స్థానికులే చందాలు వేసుకుని దాతల సహాయంతో పైపులైన్ వేసుకున్నారు. ఇంతలో వర్షాలు మొదలుకావడంతో వీధి మొత్తం గోతుల మయమైంది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులతో పాటు వృద్ధులు జారిపడి గాయాల పాలవుతున్నారు. ఇక్కడ సీసీ రోడ్డు వేయాలని ఎన్నిసార్లు పాలకులు, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే సీసీ రోడ్డు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

అవస్థలు పడుతున్నాం..



ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఇండస్ట్రియల్ ఏరియాకు వెళ్లే దారిని ఆనుకుని ఉన్న ఈ రోడ్డు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాకపోకలు చేయడానికి అనువుగా ఉండేది. ఇటీవల పైపులైన్ పనుల్లో భాగంగా రోడ్డు తవ్వకాలు జరిగాయి. తర్వాత రోడ్డు వేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

– మార్పు అశోక్, సూదికొండ,
19వ వార్డు, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ

సీసీ రోడ్డు నిర్మించాలి..



పాఠశాలకు వెళ్లే దారిలో సీసీ రోడ్డు నిర్మించాలని చాలా రోజులుగా డిమాండ్ చేస్తున్నాం. అధికారులు, నాయకులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. విద్యార్థులు ఇప్పటికే అనేక సార్లు గాయపడ్డారు. ఈ సారి రోడ్డు నిర్మించకుంటే మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తాం.

– తోట సిమ్మయ్య,
సూదికొండ, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ

ప్రజలకు భరోసా కల్పిద్దాం



ముఖ్య నేతలతో మాట్లాడుతున్న పేరాడ తిలక్

- టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి పేరాడ తిలక్

నందిగాం: అధికారి పార్టీ నాయకులతో ఇబ్బందులు పడుతున్న కార్యకర్తలకు అండగా ఉంటూ నియోజకవర్గ ప్రజలకు భరోసా కల్పిద్దామని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అన్నారు. గురువారం నందిగాంలోని పార్టీ కార్యాలయంలో నాలుగు మండలాల ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయిలో కూటమి ప్రభుత్వం అండతో తెలుగుదేశం నాయకులు చేస్తున్న అరాచకాలను ఆయా మండలాల నాయకులు తెలియజేశారు. అనంతరం తిలక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ గ్రామస్థాయిలో వైఎస్సార్‌సీపీ క్యాడర్, అభిమానులు పటిష్టంగానే ఉన్నారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల దృష్టి మరల్చేలా జగన్ మోహన్‌రెడ్డి మీద లేనిపోని అభాండాలు వేస్తూ కాలం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. జగనన్న పాలనలో రైతుల ఇంటి వద్దకే ఎరువులు, పురుగుల మందులు వస్తే నేడు ఎరువులు దొరకని పరిస్థితి నెలకొందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి ఉన్న నియోజకవర్గంలో కూడా ఎరువుల కోసం రైతులు ఎదురు చూసే పరిస్థితి దాపురించిందన్నారు. సూపర్‌సిక్స్ హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి నాయకులు అధికారులుగా, అధికారులు ఆ పార్టీల కార్యకర్తలుగా మారిపోయి, ప్రోటోకాల్ పాటించకుండా అరాచక పాలన సాగిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలుగా వైఎస్సార్ సీపీ నాయకులే ఉన్నారని, వారందరినీ సమన్వయం చేసుకొని ముందుకు వెళ్దామని సూచించారు. అనంతరం తిలక్‌ను సత్కరించారు. సమావేశంలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, రోణంకి మల్లయ్య, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, నూక సత్యారాజ్, దుక్క రామక్రిష్ణరెడ్డి, పేరాడ వెంకటరావు, అన్నెపు రామారావు, భూషణ్‌రెడ్డి, హేమసుందరరాజు, బి.వెంకటరమణ, ఎల్.కరుణాకర్, మార్పు నాగభూషణరావు, సర్లాన బాలకృష్ణ, బుడ్డ మోహన్‌రెడ్డి, తమ్మన్నగారి కిరణ్, సత్తారు సత్యం, కే.రాహుల్, జీరు మోహన్‌రెడ్డి, జి.అప్పలరెడ్డి, పి.శ్రీనివాస్, కె.కామేష్, హనుమంతు వెంకటేశ్వరరావు, యర్ర చక్రవర్తి, పోలాకి ఫల్గుణరావు, పోలాకి మోహనరావు, జడ్యాడ జయరాం, అంబోడి విష్ణు, చిన్ని జోగారావు, తమిరె రాజు, పైల కరుణాకర్, కణితి నారాయణమూర్తి, బొమ్మాళి గున్నయ్య ఉత్తంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పీఎం జన్‌మన్‌తో గిరిజనుల అభివృద్ధి

కంచిలి:

ఏజెన్సీ గిరిజనుల అభివృద్ధికి ప్రధాన మంత్రి జంజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు ఎంపీడీఓ వి.నీరజ తెలిపారు. మండలంలోని కుంబరి నౌగాం పంచాయతీ సవర గోవిందపురంలో గురువారం మండల పరిషత్ ఆధ్వర్యంలో పీఎం జన్‌మన్ పథకం గ్రామసభ సర్పంచ్ హరిబంధు జన్ని అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ-1 ఎస్.శివరాంప్రసాద్, ఈఓపీఆర్‌డీ రాంబాబు, హౌసింగ్ ఏఈ అప్పారావు, ఉపాధి ఏపీఓ బి.ధనుంజయ, పంచాయతీ కార్యదర్శి సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీఓ నీరజ

స్కూల్ కమిటీ చైర్మన్ ఎన్నిక మళ్లీ వాయిదా

కోటబొమ్మాళి: దంత ప్రాథమికోన్నత పాఠశాల కమిటీ చైర్మన్ ఎన్నిక కోరం లేక గురువారం మళ్లీ వాయిదా పడింది. గతంలో టీడీపీ, వైఎస్సార్ సీపీ వర్గీయులు గొడవకు దిగడంతో రెండు సార్లు ఎన్నికను వాయిదా పడిన సంగతి తెలిసిందే.

దోమల నివారణకు చర్యలు



ఇళ్లలో స్ప్రే చేస్తున్న వైద్య సిబ్బంది

పలాస: మండలంలో దోమల నివారణకు రెంటికోట వైద్య సిబ్బంది గురువారం బొడ్డపాడు పంచాయతీలోని ఇళ్లల్లో ఇండోర్ స్పేస్ స్ప్రే చేశారు. మండలంలో అన్ని గ్రామాల్లోనూ ఫాగింగ్ మిషన్‌తో దోమల ఉధృతిని తగ్గించడానికి పిచికారీ చేశారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

కాశీబుగ్గ/టెక్కలి/ఇచ్ఛాపురం రూరల్: కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాల, రామకృష్ణాపురంలోని సత్యసాయి విద్యామందిరం, టెక్కలి మండలం చాకిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల, ఇచ్ఛాపురం మండలం ఈదుపురం పాఠశాలల్లోనూ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.



పలాస హైస్కూల్లో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సిబ్బంది



కాశీబుగ్గ: రామకృష్ణాపురంలో ఎన్ఎస్‌డీ అక్షరాకృతిలో విద్యార్థులు



కాశీబుగ్గ హైస్కూల్లో ధ్యాన్‌చంద్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న పీఈటీలు, హెచ్ఎం



టెక్కలి: చాకిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న హెచ్ఎం అనూరాధ



ఇచ్ఛాపురం రూరల్: పిరమిడ్ ఆకృతిలో ఈదుపురం హైస్కూల్ విద్యార్థులు

మహాప్రస్థానం నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

ఇచ్ఛాపురం: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వల్లభరాయగెడ్డ శ్మశానవాటిక వద్ద భవన నిర్మాణానికి గురువారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు పైడిశెట్టి దినేష్, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవ ఏర్పాట్ల పరిశీలన

టెక్కలి: జిల్లా అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో అంతా భాగస్వామ్యం కావాలని టెక్కలి ఇన్‌చార్జి ఆర్డీఓ కె.సుదర్శన్ దొర అన్నారు. గురువారం పట్టణంలో పలు ప్రాంతాల్లో వన మహోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కులు, ఇతర ప్రజోపకారమైన ప్రదేశాల్లో తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డీఎల్‌డీఓ అలివేలు, డీఎల్‌పీఓ ఐ.వి.రమణ, ఎంఈఓ డి.తులసీరెడ్డి, ఈఓ జగన్నాథం, అధికారులు హెచ్.వి.రమణమూర్తి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: ఈనెల 30 నుంచి 'వనం-మనం' కార్యక్రమంలో భాగంగా నిర్వహించబోయే వనమహోత్సవం కార్యక్రమంలో అధికారులు భాగస్వామ్యం కావాలని తహసీల్దార్ ఎస్.వెంకటరావు అన్నారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలకు గురువారం సూచనలిచ్చారు.



టెక్కలిలో వన మహోత్సవ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఇన్‌చార్జి ఆర్డీఓ సుదర్శన్ దొర

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

వజ్రపుకొత్తూరు: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఉద్దానం హెల్పింగ్ సొసైటీ అధ్యక్షుడు కీలు విజయ్‌కుమార్ అన్నారు. గురువారం కంబాలరాయుడుపేటలో రోడ్లుకు ఇరువైపులా, అంగన్‌వాడీ, సచివాలయం, పాఠశాల పరిసరాల్లో ప్రధానోపాధ్యాయుడు చిన్నవాడు చేతుల మీదుగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ వంక చిరంజీవి, బడే రాజు, కంబాల శివాజీ, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న సొసైటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

రాజీతో కేసుల నుంచి విముక్తి

టెక్కలి: సెప్టెంబర్ 14న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా అత్యధిక మంది కక్షిదారులు రాజీమార్గంతో కేసుల నుంచి విముక్తి కలిగేలా న్యాయవాదులు, పోలీసులు చొరవ తీసుకోవాలని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి (ఎఫ్ఏసీ) సీహెచ్ హరిప్రియ అన్నారు. గురువారం టెక్కలి కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు, కోర్టు పరిధిలోని పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సివిల్ కేసులు పరిష్కారం చేసుకుంటే కోర్టు ఫీజు వాపసు ఇవ్వనున్నట్లు తెలిపారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వి.వివేకానంద, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి హరిప్రియ

తేనెలొలుకు తెలుగు భాష

తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకటరామ్మూర్తి జయంతి సందర్భంగా గురువారం తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థిని, విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



టెక్కలి: తలగాం ఎట్ నౌపడ ఆర్ఎస్ పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



సోంపేట: ఇస్కలపాలేంలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎస్ఎస్‌వీ ఫౌండేషన్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు



నందిగాం: గిడుగు రామ్మూర్తి పంతులు వేషధారణలో పెద్దతామరాపల్లి విద్యార్థి



పలాస: బ్రాహ్మణతర్లా ఉన్నత పాఠశాలలో గిడుగు చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న ఉపాధ్యాయులు,విద్యార్థులు



సంతబొమ్మాళి: దండుగోపాలపురం పాఠశాలలో తెలుగుభాష దినోత్సవం



కవిటి: కవిటి ప్రభుత్వ పాఠశాలలో గిడుగు విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే అశోక్, డీఈఓ తిరుమల చైతన్య తదితరులు



కోటబొమ్మాళి:ఎత్తురాళ్లపాడు పాఠశాల వేడుకల్లో విద్యార్థినులు



కాశీబుగ్గ: గిడుగు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న జనజాగృతి సభ్యులు



సోంపేట: పలాసపురం ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం



ఇచ్ఛాపురం రూరల్: ధర్మపురం హైస్కూల్లో తెలుగు, వ్యాయామోపాధ్యాయులకు సత్కారం



కోటబొమ్మాళి: దంత పాఠశాలలో తెలుగు భాషాదినోత్సవంలో విద్యార్థులు



ఇచ్ఛాపురం: పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో తెలుగు అక్షరమాలలో కూర్చున్న విద్యార్థులు



కాశీబుగ్గ: రామకృష్ణాపురం సత్యసాయి విద్యా విహార్‌లో బద్రి కూర్మారావుకు జానపద భగీరథీ బిరుదుతో సత్కారం